శనివారం, తెలంగాణ
16 ఆగస్టు 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
1

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్



**ఖమ్మం, ఆగష్టు 15(నినాదం):** ఓ నిరుపేద కుటుంబ యజమాని మృతి చెందడంతో తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళ్తే శివయ్యగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ గన్నా కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కన్నుమూశారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పరామర్శించి మృతుడి కుటుంబానికి రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 15 (నినాదం) :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ పార్టీ 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పార్టీ తెలంగాణ నాయకులు అశీతోష్, అబీతోష్, రమేష్ కులకర్ణి, భవాని, శ్రీ లక్ష్మి, జిల్లా అధ్యక్షుడు ఎమ్ విఠల్, కవితా తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పోలీసులకు ప్రశంసా పత్రాలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 15 (నినాదం) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల చైర్మన్ నిరంజన్ పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో పోలీసు శాఖలో తమ విధులలో ఉత్తమ ప్రతిభకనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో కలిసి చైర్మన్ నిరంజన్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, అధికారులు పాల్గొన్నారు.

## టీజీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు15 (నినాదం):** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ కార్యాలయం లో సంఘ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎంతోమంది మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం మనమందరం పునర%శీ%కితం అవ్వాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాలను వారి ఆలోచనలను వారి విధానాలను మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా పురోగతి సాధించాలంటే అధికారుల మైనమనం ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,జిల్లా మహిళా విభాగ కార్యదర్శి శ్రీమతి పి సుధారాణి,జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, టి జీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరీష్, తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్- 475 అసోసియేట్ అధ్యక్షులు ఇంజమ్ కృష్ణార్జునరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్, జిల్లా ఖజానా కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంటపల్లి సత్యనారాయణ,కారేపల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు..

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు



**మహేశ్వరం ఆగస్టు 15 (నినాదం):** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ మైసమ్మ దేవత దేవాలయ 11వ వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,అమ్మవారి దర్శనం చేసుకొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజించాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటూ,అమ్మవారి వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,శ్రీకాంత్, రాజేందర్,రాములు,రమేష్, రవిగౌడ్,మధుసుదన్ రెడ్డి, కృష్ణయ్య,రాఘవేందర్ గౌడ్,చింటూ, సాయి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పాయం... ఇది నీకు తగునా...?

### గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బా రాజు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** ఆదివాసీ సంఘం నాయకుడిగా ఆదివాసీలకు చేతనైన విధంగా మేలు చేయాల్సిందిపోయి ఆదివాసీల నడుమ చిచ్చుపెట్టడం పాయం సత్యనారాయణకు ఎంతమాత్రం తగదని గిరిజన అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు దుబ్బా రాజు ఆరోపించారు. శుక్రవారం ఆ మేరకు దుబ్బా రాజు ప్రకటన విడుదల చేశారు. గిరిజన చట్టాలను ఏజెన్సీలో అధికారులు పాతరేస్తుంటే ప్రశ్నించాల్సిన పాయం అధికారులకు వంత పాడిన సంగతి ఆదివాసీలు అందరికి తెలిసిందే అని ప్రకటనలో పేర్కొన్నారు. అలాంటి ఆయన గిరిజన చట్టాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆక్రమిత భూములను కాపాడాలని 130 రోజులు దీక్షలు చేసిన సందర్భంలో గిరిజనులకు మాయ మాటలు చెప్పి వారిని వంచించి నిజం కాదా అన్నారు. ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకుంటూ అదే ఆదివాసీలను అడ్డం పెట్టుకుని ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లు చేసేందుకు పన్నాగం పన్ని గొడవలు సృష్టించడానికి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలన్నారు. చర్ల మండలం కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చీమలపాడు గ్రామంలో ఆదివాసీ గిరిజన మహిళలు ఏర్పాటు చేసుకున్న శ్రీ సిర్రాజు మహిళా ఇసుక క్వారీ ట్రైబల్ లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహాయక సహకార సంఘంపై అధికారులకు పిర్యాదు చేసింది నీవు కాదా పాయం అని దుబ్బా రాజు నిలదీశారు. ఒక గిరిజన సంఘాన్ని అడ్డం పెట్టుకుని దానికి అధ్యక్షుడిగా కొనసాగుతూ ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. గురివింద గింజ తన క్రింద ఉన్న నలుపు ఎరగనట్లు పాయం వైఖరి ఉందన్నారు. కుట్రలకు కుతంత్రాలకు పరాకాష్టగా ఉన్న నీవు కొత్త చిచ్చులు పెడుతూ మళ్లీ అమాయక ఆదివాసీల మధ్య గొడవలు సృష్టించడం మానుకో అన్నారు. ఇసుక క్వారీల్లో షెడ్యూల్ చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనంపై దమ్ముంటే పోరాటం చేయాలని సూచించారు. ఆదివాసీలను నమ్మించి వారిని మభ్యపెడుతూ చట్టాల గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కొందరు గిరిజనేతరులతో కొమ్ముక్కై వ్యక్తిగత స్వార్థం కోసం గిరిజనుల పేరు చెప్పి పోరాటాలు చేసే పాయం గిరిజనుల కోసం ఏం సాధించాడో చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజనుల కోసం తాము ఏమి చేస్తున్నామో తాలూరు వాగు వద్ద కోట్ల విలువైన భూములను పేదలకు ఇప్పించడమే పెద్ద సాక్ష్యమని దుబ్బా రాజు అన్నారు. షెడ్యూల్ చట్టాల రక్షణ కోసం భవిష్యత్తులోనూ మడం తిప్పని పోరాటాలు చేస్తామన్నారు. కొందరు గిరిజనేతర బడాబాబుల చెప్పుచేతల్లో ఉన్న ఇలాంటి గిరిజన నాయకులకు ఆదివాసులు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇసుక ర్యాంపుల విషయంలో సదరు ఆదివాసీ నాయకుడు డబ్బుల కోసం తొత్తుగా మారవద్దని దుబ్బారాజు హితవు పలికారు.

# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

### టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

### ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



**ఖమ్మం, ఆగస్టు 15 (నినాదం):** సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, 'బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు 'జన గణ మన' గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టివిస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్ తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



**వైరా ఆగస్టు 15 (నినాదం):** శుక్రవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ పంపిణీ చేయడం జరిగినది. సుమారు 152 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గాను 4661000 నలభై ఆరు లక్షల అరవైకటి వేల రూపాయల మరియు కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. సుమారు 10311000 ఒక కోటి మూడు లక్షల పదకొండు వేల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది. అంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అందిస్తూ. రాష్ట్ర అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నాము. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు సాగునీరు తాగునీరు మరియు రైతు భరోసా,రైతు రుణమాఫీలు,ఇంకా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నాము. ముఖ్యంగా గత పాలకులు రాష్ట్రాన్ని కొల్లగొడితే మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు తెల్ల రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల, గృహ జ్యోతి పథం కింద ఉచిత విద్యుత్, మహిళకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం అందిస్తున్నామని అదేవిధంగా రైతు బోనస్, గ్యాస్ 500 రూపాయలకే అందిస్తున్నాము మహిళకు డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలు మంజూరు చేసి వారి స్వయం ఉపాధి పొందే విధంగా వ్యాపారవేత్తలగా తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఇంకా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే పార్టీ ఏదైనా ఉందంటే అది ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఈ సందర్భంగా తెలియేస్తున్నాను. అదేవిధంగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీని మొన్న ఎలాగైతే బొందా పెట్టినమో ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బొందా పెట్టాలని మీ అందరిని కోరుకుంటున్న. అని తెలియేస్తున్న. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సుతాకాని జైపాల్, రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, స్వర్ణ నరేందర్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ సైదా, నార్వనేని అశోక్, జవ్వాజి నాగరాజు, తెళ్ళురి వీరయ్య, కర్నాటి హనుమంతరావు, మరియు నాలుగు మండల ఎమ్మార్వో లు శ్రీనివాస్, అరుణ, రమేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలుష్య రహిత పటాన్ చెరు కోసం 2కె రన్





- రన్‌లో పాల్గొన్న యువత, మహిళలు, విద్యార్థులు

**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 15 (నినాదం):** పటాన్‌చెరు పట్టణంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో 2కె రన్ – పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి జెండా ఊపి రన్‌కు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక యువత, మహిళలు, విద్యార్థులు, సీనియర్ పౌరులు, అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. పటాన్‌చెరు, బీరంగూడ, రుద్రారం, ముత్తంగి, వివిధ ఫ్యాక్టరీ ఏరియాల నుండి వచ్చిన వందలాది మంది పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ హిత నినాదాలతో పాల్గొన్న పిల్లలు కార్యక్రమానికి చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ... మన ప్రాంతంలో పెరుగుతున్న పారిశ్రామిక, వాహన కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచి, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. వృక్షారోపణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రత నిర్వహణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరి అని తెలిపారు. అలాగే ఆయన, ప్రతీ పౌరుడు పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. కాలుష్యరహిత పటాన్‌చెరు కోసం మనం తీసుకుంటున్న చర్యలకు సమాజం కూడా తోడ్పాటు అందించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడెం మధుసూదన్ రెడ్డి, అందరి అశోక్, పోచారం కృష్ణ , ఆంజనేయులు, శాంతినగర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజి రెడ్డి గారు, పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు, మొక్కల నాటేందుకు మొక్కలు అందజేశారు. చిన్నారులు పర్యావరణంపై నినాదాలు చేస్తూ పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. చివరగా, ప్రిథ్వీరాజ్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వీధికుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

**చేవెళ్ల, ఆగస్టు 15(నినాదం):** వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలైనా సంఘటన దామరగిద్ద వార్డులో చోటుచేసుకుంది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల దాడిలో గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన యాదయ్య, సునీత, ఓ బాలుడు గాయాలపాలై ఆసుపత్రి పాలైయ్యారు. చాలా మంది రాత్రుల్లో గ్రామంలోని వీధుల్లో నడవాడనికి, ద్విచక్ర వాహనాలపై వెళ్లడానికి భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం వేళలో వీదుల గుండా నడిచి వెళ్లాలంటే కర్రలు పట్టుకుని వెళ్లాల్సి వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కుక్కల కాటుతో రెబిస్ వ్యాధి సోకే అవకాశముందన్నారు. అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న వీది కుక్కలను ఇక్కడి నుండి తరలించాలని కోరుతున్నారు.



### సమాజంలోని వృద్ధులకు సేవ చేస్తే

# దేశానికి సేవ చేసినట్టే..

### వృద్ధాశ్రమ నిర్వాహకులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా వేడుకలు

### ముఖ్య అతిథులుగా మాజీ మేయర్, పోలీస్ అధికారులు






**జవహర్‌నగర్, ఆగస్టు 15 (నినాదం ):** సమాజంలోని వృద్ధులకు వయోవృద్ధులకు సేవ చేస్తే ఆ సేవ దేశానికే చేసినట్లు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు రాములు నాయక్ ,మమతలు పేర్కొన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్నటువంటి ఆదర్శ ఓల్డ్ ఏజ్ హోమ్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, పోలీస్ అధికారులు హాజరై మాట్లాడుతూ వృద్ధులకు అనాధలకు అభాగ్యులకు సేవ చేస్తే ఆ సేవ దేశానికే చేసినట్లని సేవే ధర్మం అని ప్రేమే గుణమని తెలిపారు. సేవ చేసే భాగ్యం ప్రతి ఒక్కరికి దక్కాలని ఆ సేవలోనే సంతృప్తి దాగుందని తెలిపారు. సేవ చేయాలనే కోరిక బలంగా ఉన్నప్పుడే సేవలోని పరమార్థం పుణ్యం లభిస్తాయని తెలిపారు. వృద్ధులు దేశానికి విలువైన సంపద అని వారి అనుభవాలు ఆలోచనలు ఈ తరం యువతకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పెద్దలను గౌరవించినప్పుడే సమాజం తద్వారా దేశ ఖ్యాతి ఇనుమడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి నరసింహ బండకింది ప్రసాద్ తోటపల్లి శంకర్, యాకయ్య, జర్నలిస్టులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకు సాగాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ లో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జెండావందనం సమర్పించారు. అనంతరం ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. ప్రజాభివృద్ధే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా సీఎం రెంవత్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం పేదవారికి చేరినప్పుడే నిజమైన స్వాతంత్రమని, ప్రభుత్వ పథకాలను తీసుకువచ్చే ముందు పేద ప్రజలను గుర్తుకు తెచ్చుకోవాలని మహాత్మాగాంధీ చెప్పారని తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగపలం స్వతంత్ర భారతం అని, మహనియులను స్మరించుకోవడం మన విధి అని, ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకం ఎగురవేసి సంబరాలను వైభవంగా జరుపుకోవాలని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా మన భారత దేశం అడుగులు వెయ్యటంలో ప్రతి భారతీయుని పాత్ర ఉండాలని అన్నారు. ఏ దేశమేగిన, ఎందు కాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని అనే విషయాన్నీ ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని భారతదేశ ఖ్యాతిని పెంచాలని కోరారు. సర్వమత సమ్మేళనంగా ముందుకు భారతీయులు కదిలి, దేశ అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

